


RNI NO. TELTEL/2018/76342

# లోకంతీరు

సామాజిక, రాజకీయ దిన పత్రిక

నిజామాబాద్
కామారెడ్డి
అదిలాబాద్

నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్, అదిలాబాద్, జగిత్యాల్ | శుక్రవారం | 12-12-2025 | పేజీలు : 2 | వెల : 2.00


## ఎన్నికల లెక్కింపు ప్రక్రియను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ ,డిసెంబర్ 11 ( లోకంతీరు ) :** గురువారం సాయంత్రం లక్ష్మణచందా మండలం వడ్యాల్ గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల లెక్కింపు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. పూర్తయిన సర్పంచ్, వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపు వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఓటర్లు, పోలైన ఓట్లు, అందులో చెల్లిన ఓట్లు, చెల్లని ఓట్లు, నోటా ఓట్ల వివరాలు తెలుసుకున్నారు.అనంతరం ఉపసర్పంచ్ ఎన్నిక ప్రక్రియ మొత్తాన్ని దగ్గరుండి పర్యవేక్షించారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ సరిత, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ సాఫీగా సాగిన ఓట్ల లెక్కింపు

### – పర్యవేక్షణ జరిపిన కలెక్టర్





**నిజామాబాద్, డిసెంబర్ 11 ( లోకంతీరు ) :** గ్రామ పంచాయతీ తొలి విడత ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిజామాబాద్ జిల్లాలో ప్రశాంతంగా కొనసాగింది. ఓటింగ్ నిర్వహించిన మీదట సంబంధిత పోలింగ్ కేంద్రాలలోనే కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఓట్ల లెక్కింపు జరిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి కౌంటింగ్ ప్రక్రియను ఆద్యంతం పర్యవేక్షణ జరిపారు. అత్యధిక ఓటర్లు కలిగిన నవీపేట గ్రామ పంచాయతీకి సంబంధించి స్థానిక ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన కౌంటింగ్ ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాంప్రసాద్ లాల్ సైతం కౌంటింగ్ కేంద్రాలను విస్తృతంగా సందర్శిస్తూ ఓట్ల లెక్కింపు తీరును నిశితంగా పరిశీలించారు. ముందస్తు ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేసిన ఫలితంగా ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా ఓట్ల లెక్కింపు ప్రక్రియ సాఫీగా జరిగింది. అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో ఆయా టేబుళ్ల వారీగా కౌంటింగ్ సిబ్బంది ఓట్ల లెక్కింపు జరిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలను విధిగా పాటిస్తూ, వెంటదివెంట ఓట్ల లెక్కింపు జరుపుతూ ఫలితాలు వెల్లడించారు. కౌంటింగ్ కేంద్రాలతో పాటు పరిసర ప్రాంతాలలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి, నిషేధాజ్ఞలు అమలు చేశారు. కౌంటింగ్ కేంద్రం లోనికి ఇతరులెవరిని అనుమతించలేదు. కౌంటింగ్ సిబ్బందితో పాటు వివిధ బాధ్యతలు నిర్వర్తించిన సిబ్బందికి ఎంట్రీ పాసులు జారీ చేసినప్పటికీ, వారిని సైతం క్షుణ్ణంగా తనిఖీలు చేసి కౌంటింగ్ విధులకు పంపించారు. సెల్ ఫోన్ లు, వీడియోలు, కెమెరాలను నిషేధించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కౌంటింగ్ ప్రక్రియ సందర్భంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ట్రాన్స్కో అధికారులు చర్యలు తీసుకున్నారు. పకడ్బందీ ఏర్పాట్ల నడుమ అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో పూర్తి పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించడం జరిగిందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు.

## ఇసన్నపల్లి సర్పంచ్ దోకి లచ్చయ్య



**కామారెడ్డి ఇ డిసెంబర్ 11 ( లోకంతీరు ) :** రామారెడ్డి మండల కేంద్రంలోని ఇస్సన్నపల్లి గ్రామ సర్పంచ్ గా దోకి లచ్చయ్య విజయం గెలుపొందారు.గురువారం జరిగిన పంచాయతీ ఎన్నికల పోరులో విజయం సాధించారు.సర్పంచ్ గా ఇస్సన్నపల్లి ఓటర్లు మొగ్గు చూపారు.తన ప్రత్యర్థుల కంటే అత్యధిక ఓట్లు పొందడంతో, అతను ఇస్సన్నపల్లి సర్పంచ్ స్థానాన్నిదక్కించుకున్నాడుఈ సందర్భంగా గ్రామస్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు.


**బోధన్ డివిజన్ పరిధిలో మొదటి విడత ఎన్నికలు పరిశీలించిన పోలీస్ కమీషనర్** 2లో


## నూతన మద్యం పాలసీలో 129 కోట్ల ఆదాయం



ఎక్సైజ్ శాఖ డ్యూప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి

- డ్రగ్స్ నిర్మూలన కొరకు పకడ్బందీ చర్యలు
- ఎలక్షన్ ప్రశాంతంగా జరగాలి
- ఇప్పటి వరకు 43 కేసులు
- 150 లీటర్ల మద్యం సీజ్
- ఎక్సైజ్ శాఖ డ్యూప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి వెల్లడి

**ఉమ్మడి నిజామాబాద్ , డిసెంబర్ 11 ( లోకంతీరు ) :** ఉమ్మడి నిజాంబాద్ జిల్లా వ్యాప్తంగా 2025-20 27 సంవత్సరానికి 151 వైన్ షాపులకు నూతన మద్యం పాలసీ ద్వారా సుమారు 129 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చిందని ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి అన్నారు. బుధవారం లోకం తీరు ఆయనతో ముచ్చటించగా పలు రకాల విషయాలు వెల్లడించారు .గతంలో కంటే ఈ సంవత్సరం తొమ్మిది కోట్ల రూపాయలు ఆదాయం ఎక్కువగా వచ్చిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు లోకల్ బాడీ ఎలక్షన్ సందర్భంగా వివిధ ప్రాంతాలలో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటి వరకు 43 కేసులను నమోదు చేసి 150 లీటర్ల మద్యం ను సీజ్ చేసి కేసులు నమోదు చేశామన్నారు. ఎలక్షన్ ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రకాలుగా మా శాఖ పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో ఛెక్ పోస్టులు ఏర్పాటు చేశామన్నారు.రాష్ట్ర సరిహద్దుల్లో ద్వారా ఎటువంటి మద్యం రాకుండా అన్ని రకాల ఏర్పాటు చేశామన్నారు.అంతే కాకుండా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. బెల్ట్ షాపులకు ఎటువంటి అనుమతులు లేవని, ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే వారిపై చట్టరిత్య చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామన్నారు. ఇప్పటికే ప్రభుత్వ ఆదేశాల వరకు వివిధ గ్రామాల్లో మా సిబ్బంది తనిఖీ నిర్వహిస్తూ వస్తుందన్నారు. మన రాష్ట్రం కంటే పక్క రాష్ట్రంలో మద్యం ధరలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి మన రాష్ట్రానికి వచ్చే అవకాశం చాలా తక్కువగా ఉందని మాహ రాష్ట్రంలో ఉన్నటువంటి దేశిదారు తరలిస్తే మాత్రం కఠిన చర్య తీసుకుని వారిపై కఠిన కేసులు పెట్టడం జరుగుతుందని హెచ్చరించారు .యువత డ్రగ్స్ బారిన పడకుండా అన్నీ శాఖలతో మమేకమై వాటి నిర్మూలన కోసం అన్ని రకాలుగా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు.

### పర్మిట్ రూమ్‌లు తప్పని సరి నిబంధనలు పాటించాలి...

పర్మిట్ రూమ్‌లు తప్పనిసరిగా విధి విధానాలు , నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. నిబంధనలు ఉల్లాగేస్తే చర్యలు తప్పవని అన్నారు.

## నిజామాబాద్‌లో ప్రశాంతంగా మొదటి విడత పోలింగ్



పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్



**నిజామాబాద్, డిసెంబర్ 11 ( లోకంతీరు ) :** నిజామాబాద్ జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఉదయం 7.00 గంటలకు ప్రశాంతంగా ప్రారంభమయ్యింది. వణికించే చలిని సైతం లెక్క చేయకుండా ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుండే ఓటర్లు బారులు తీరారు. ఉదయం 9.00 గంటల సమయానికి సగటున 19.80 శాతం పోలింగ్ నమోదయ్యింది. 11 గంటల సమయానికి 50.73 శాతం ఓటింగ్ పూర్తయ్యిందని అధికారులు ప్రకటించారు. కాగా, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఎడపల్లి మండలం జానకంపేట, ఎం.ఎస్.సీ ఫారంలలో, బోధన్ మండలం పెగడాపల్లిలోని పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ తీరును, పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. హెల్ప్ డెస్క్ లు, మెడికల్ క్యాంపు, ఇతర అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా? అని తనిఖీ చేశారు. కలెక్టర్ పర్యవేక్షణలో బోధన్, చందూర్, కోటగిరి, మోస్రా, పోతంగల్, రెంజల్, రుద్రూర్, సాలూర, వర్ని, ఎడపల్లి, నవీపేట మండలాల పరిధిలో ఓటింగ్ నిర్వహణ కోసం అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. మొదటి విడతలో మొత్తం 184 సర్పంచ్ స్థానాలకు గాను, నామినేషన్ల ఉపసంహరణ నాటికే 29 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. దీంతో మిగిలిన 155 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. అదేవిధంగా మొత్తం 1642 వార్డు స్థానాలకు గాను 07 స్థానాలకు నామినేషన్లు దాఖలు కాలేదు. మరో 575 వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. వీటిని మినహాయిస్తూ, 1060 వార్డు స్థానాలకు తొలి దశలో ఎన్నికలు జరిగాయి. 11 మండలాల పరిధిలో 1440 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, భారీగా ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొదటి రెండు గంటల వరకు ఒక మోస్తరుగా సాగిన ఓటింగ్, అనంతరం వేగం పుంజుకుంది. ఉదయం 11 గంటల సమయానికే 50 శాతానికి పైగా ఓటింగ్ నమోదయ్యింది. జిల్లా ఎన్నికల అధికారి వినయ్ కృష్ణారెడ్డి ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడం సత్ఫలితాలు ఇచ్చింది. ఓటింగ్ ఆవశ్యకతను వివరిస్తూ ప్రతి నివాస ప్రాంతంలో వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ఫొటోలతో కూడిన ఓటరు స్లిప్పులను పంపిణీ చేయడం, బీ.ఎల్.ఓలతో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి ఓటర్లకు వారి ఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంది అనే విషయాన్ని తెలియజేసేలా చర్యలు తీసుకోవడంతో ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు. 71 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశామని, 31 కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ జరిపించామని, 40 పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ తీరును నిశితంగా పరిశీలన చేశారని అన్నారు. కలెక్టరేట్ నుండి కూడా ఆయా పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ తీరును, స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరిగిందన్నారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగగా, నిర్ణీత సమయం లోపు క్యూ లైన్లలో నిలుచున్న వారికి కూడా ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఓటు వేసే అవకాశం కల్పించారు. అనంతరం మధ్యాహ్నం 2.00 గంటల నుండి కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఓట్ల లెక్కింపును చేపట్టి ఫలితాలను వెల్లడించేలా విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టారు. కౌంటింగ్ సందర్భంగా ఏ చిన్న తప్పిదానికి సైతం తావులేకుండా జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కాగా, ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాంప్రసాద్ లాల్ సైతం పోలింగ్ కేంద్రాలను విస్తృతంగా సందర్శిస్తూ ఓటింగ్ తీరుతెన్నులను పరిశీలన జరిపారు. పోతంగల్, కోటగిరి, రుద్రూర్ మండలం సులేమాన్ నగర్, వర్ని మండలం సత్యనారాయణపురం, చందూర్, మోస్రా, బోధన్ మండలం అమ్దాపూర్, ఎడపల్లి తదితర చోట్ల పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ తీరుతెన్నులను పరిశీలించారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు డీసీపీ బస్వారెడ్డి పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు.

లోకంతీరు
RNI NO. TELTEL/2018/76342
నిజామాబాద్
కామారెడ్డి, అదిలాబాద్
పేజి-2
నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్, అదిలాబాద్, జగిత్యాల్ శుక్రవారం 12-12-2025 పేజీలు : 2 వెల : 2.00

# ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్





**నిజామాబాద్, డిసెంబర్ 11( లోకంతీరు ) :**రబీ సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఎడపల్లి మండలం జానకంపేటలోని సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గిడ్డంగిలో రికార్డులలో పేర్కొన్న విధంగా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఎరువుల విక్రయాలను ఈ-పాస్ ద్వారా నిర్వహిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. స్టాక్ కొంత మిగిలి ఉన్నప్పుడే ఇండెంట్ సమర్పించి, ఎరువులను గోడౌన్ కు తెప్పించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. కాగా, ఎరువుల నిల్వలతో కూడిన వివరాలను స్టాక్ బోర్డు పై తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. యూరియా, ఇతర ఎరువుల విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు.

# బోధన్ డివిజన్ పరిధిలో మొదటి విడత ఎన్నికల నేపథ్యంలో

## బందోబస్తు ఏర్పాట్లు, పోలింగ్ సరళిని పరిశీలించిన పోలీస్ కమీషనర్



**నిజామాబాద్, డిసెంబర్ 11 ( లోకంతీరు ) :** గురువారం నాడు మొదటి విడత ఎన్నికలలో భాగంగా ఎడపల్లి మండలంలోని వివిధ పోలింగ్ కేంద్రాలను నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.ఎస్. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు , భద్రతా చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని , సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది. ప్రజలు శాంతి యూత వాతావరణంలో తమ ఓటు హక్కును సధ్వినియోగం పర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బోధన్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయబాబు, ఏడపల్లి ఎస్సై రామ, భీంగల్ ఎస్సై సందీప్ మరియు అధికారులు గలరు.



నవీపేట్ మండలంల కేంద్రం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ పోలింగ్ కేంద్రంను సందర్శిస్తున్న నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, నిజామాబాద్ ఏ.సి.పి రాజా వెంకటరెడ్డి, నిజామాబాద్ నార్త్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, నవీపేట్ ఎస్సై తిరుపతి.



రెంజల్ మండలంలోని కందకుర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ పోలింగ్ బూత్ లను సందర్శిస్తున్న నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య ,బోధన్ ఏ.సి.పి పి.శ్రీనివాస్, రెంజల్ ఎస్సై చంద్రమోహన్ మరియు సంబంధిత అధికారులు.



కౌంటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటును పర్యవేక్షిస్తున్న పోలీసు కమిషనర్

# గ్రామాల వారిగా సర్పంచ్ అభ్యర్థులు



**ఎడపల్లి , డిసెంబర్ 11 ( లోకంతీరు ) :** ఎడపల్లి మండలంలో ఒంటిగంట కు పోలింగ్ ముగిసే సమయానికి 80 శాతం పోలింగ్ నమోదయింది. దుబ్బ తండాలో 89. 85% నమోదు కాగా జానకంపేటలో 74 శాతం అత్యల్పం నమోదయింది ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాలలో మొత్తం 31. 438 ఓటర్లు ఉండగా. 25.124 ఓట్లు పోల్ కాగా అందులో 13.726 మహిళా ఓటర్లు 11.398 పురుషులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు రెండు గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభించారు ఎడపల్లి మండలంలోని 17 గ్రామ పంచాయతీలకు ఒక గ్రామ పంచాయతీ బాపునగర్ ఏకగ్రీవం కాగా మిగతా 16 గ్రామపంచాయతీల సర్పంచుల వివరాలు ఇలా ఉన్నాయి1. ఎడపల్లి మండల కేంద్ర గ్రామపంచాయతీ సర్పంచ్ కందగట్ల రామచందర్.2. అంబం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గోపరి ప్రవంతి సుమన్.3 ఏ ఆర్ పి క్యాంప్ గ్రామ సర్పంచ్ వినోద్. 4.మంగళ్ పాడ్ సర్పంచ్ చేపూరి వీణ శ్రీనివాస్ గౌడ్. 5.తనకలన్ సర్పంచ్ అలేఖ్య శ్రీనివాస్. 6వడ్డేపల్లి సర్పంచ్ కోమెట్టి సత్యం.7 ఎమ్మెస్సీ ఫారం సర్పంచ్ నోముల జయశ్రీ. 8పోచారం సర్పంచ్ నీ రడీ జ్యోతి. 9కుర్నాపల్లి సర్పంచ్ పరిగే సాయిలు. 10నెహ్రూ నగర్ సర్పంచ్ గా ముస్కాన్.11 బ్రాహ్మణపల్లి సర్పంచ్ పూరమల హనుమంత్. 12ధర్మారం సర్పంచ్ సుండు కిషన్.13 జమ్లం సర్పంచ్ దొడ్డి శ్రీనివాస్. 14దుబ్బ తండా సర్పంచ్ మంగ్య.15 జైతాపూర్ సర్పంచ్ నాగుల రాజు గౌడ్. 16జానకంపేట్ సర్పంచ్ సుంచ రకోట అనురాధ కిషన్ గౌడ్. సర్పంచ్ అభ్యర్థులుగా గెలుపొందారు.

# బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్‌కు సన్మానించిన శీనయ్య



**ఎడపల్లి , డిసెంబర్ 11 ( లోకంతీరు ) :** ఎడపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్ గా పూరమాల హనుమంత్ సమీప అభ్యర్థిపై 124 ఓట్లతో ఘనవిజయం సాధించారు హనుమంతు గ్రామస్తులతో గ్రామంలో ఉన్న హనుమాన్ ఆలయంలో కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు హనుమంతును అభినందించారు. ఈ సందర్భంగా శీనయ్య గుండె నీదేనయ్యా ఫేమ్ నటుడు( శ్రీనివాస్), సర్పంచ్ గా గెలిచిన హనుమంతును సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు తదితరులు ఉన్నారు.


# వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న పోలీస్ కమీషనర్



**నిజామాబాద్, డిసెంబర్ 11 ( లోకంతీరు ) :** గురువారం నాడు మొదటి విడత ఎన్నికలలో భాగంగా పోలీస్ కమీషనర్ కార్యాలయం లోని సి.సి కెమెరా ద్వారా కమాండ్ కంట్రోల్ హల్ లోని వెబ్ కాస్టింగ్ పద్దతి ద్వారా పోలింగ్ బూత్ లోని సరళిని నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.ఎస్. అదేవిధంగా ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు , భద్రతా చర్యలను సమీక్షిమచ్చారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని , సిబ్బంది అధికారులు అప్రాతంగా ఉండాలని సూచించడం జరిగింది. ప్రజలు శాంతి యూత వాతావరణం లో తమ ఓటు హక్కు ను సధ్వినియోగం పర్చుకోవాలని సూచించారు.

# ప్రజల శాంతి భద్రతల నిర్వహణ కోసం

## యు/ఎస్ 163 బిఎన్ఎస్ఎస్ ఉత్తర్వులు జారీ




**నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య ఐ.పి.ఎస్**

**నిజామాబాద్, డిసెంబర్ 11 ( లోకంతీరు ) :** గ్రామ పంచాయతీ 2025 ఎన్నికలు ఫేజ్ 2 నిజామాబాదు రెవెన్యూ డివిజన్‌కు ఈ నెల 24 ( ఆదివారం ) న జరుగబోయే ఎన్నికల సమయంలో ప్రజా శాంతి భద్రతల నిర్వహణ కోసం యు/ఎస్ 163 బిఎన్ఎస్ఎస్ ఉత్తర్వులు జారీ పోలీస్ కమీషనర్ జారీ చేశారు. ప్రజా శాంతిని కాపాడటానికి మరియు నిజామాబాదు రెవెన్యూ మండలాల్లో ( నిజామాబాదు రూరల్ , మాక్లూర్ , డిచిపల్లి, ఇందల్ వాయి , జక్రాన్ పల్లి , ధర్పల్లి , సిరికొండ ) లో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి పైన తెలియజేసిన ప్రాంతాలలో యు/ఎస్ 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలులో ఉంటుంది. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో 5 మంది లేదా అంతకంటే ఎక్కువ మంది ప్రజలు గుమిగూడకూడదని, సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే చట్టబద్ధమైన సమావేశాన్నినిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఇట్టి ఉత్తర్వులు 12-12-2025 ఉదయం 05:00 గంటల నుండి 15-12-2025 సాయంత్రం 05:00 గంటల వరకు అమలులో ఉంటాయని పైన పేర్కొన్న ఆదేశాలను ఉల్లంఘించే ఏ వ్యక్తి అయినా చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడును అని నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య ఐ. పి. ఎస్. తెలియజేయడం జరిగింది.